




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఆగస్టు 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ



మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు

అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు

సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

## ఇకపై ఒక్కరోజులోనే వీసా జారీ



నిబంధనలను సరళతరం చేసిన కేంద్రం

విదేశీ విభాగ ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి బండి సంజయ్ సమావేశం



## కాళేశ్వరం జలాశయాలు నింపండి

వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి

మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ



## ఆరు గ్యారంటీలపై ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పండి

కాంగ్రెస్ మోసాన్ని భరించలేక నేతలను తన్నితరుముతారు

లేకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా

డిప్యూటీ సిఎం ప్రకటనపై కెటిఆర్

హైదరాబాద్ : దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ద మ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒ క గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాం గ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కెటిఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆ యన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏద్తై నా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమ లు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శా శ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో అంతటికీ రెడ్ అలర్ట్

నాగార్జునసాగర్‌కు భారీగా వరద.. 2,68,876 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

శ్రీశైలానికి 1,89,651 క్యూసెక్కుల వరద.. జూరాలకు 90 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతున్న వరద.. డ్యామ్ ఏడు గేట్ల ఎత్తివేత..!

వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు! పలు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు



అయిజ/నందికొండ/కేతేపల్లి/పుల్కల్/మహదేవ్‌పూర్: తెలంగాణ అంతటికీ ఇవాళ, రేపు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. "నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

(మిగతా 2వ పేజీలో)



## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

ఏర్పాటుచేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్‌సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

భూధార్ నంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సమీక్షలో సీఎం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, మ్యుటేషన్‌కు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వే చేసిన

(మిగతా 2వ పేజీలో)

# వారి సభ్యత్వాలు రద్దు!


ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నియామకంపై సుప్రీం తీర్పు

గవర్నర్ కోటా నామినేషన్లపై మధ్యంతర ఉత్తర్వు సవరణ

మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలన్నీ రద్దయినట్టేనన్న ధర్మాసనం

భవిష్యత్ నామినేషన్లు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టీకరణ

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



న్యూఢిల్లీ,ఆగస్ట్13 : సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)

# భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి

అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై సుంకాల మీద సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుఎస్ లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలంటూ.. భారత్ పై ట్రంప్ రెండు సార్లు 25 శాతం చొప్పును అధనపు సుంకాలను

(మిగతా 2వ పేజీలో)





## గుల్లవి పోచమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి జిల్లా బోనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ వాస్తవ్యులు గుల్లని పోచమ్మ దశ దిన కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్య క్రమంలో భువనగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, భువనగిరి మాజీ పట్టణ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు గారు , బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి నాయకులు నీల ఓం ప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ , పార్టీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ , మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వరగంటి వేణు గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు గ్రామ మైనారిటీ నాయకులు యువజన నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో అంతటికీ రెడ్ అలర్ట్

వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి" అని నాగరత్న తెలిపారు.

నాగార్జునసాగర్‌కు భారీగా వరద

కృష్ణా ప్రాజెక్టులకు భారీగా వరద వస్తున్నది. బుధవారం జూరాలకు 90 వేల క్యూసెక్కుల వరద రాగా 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలారు. జూరాల ద్వారా మొత్తం అవుట్‌ఫ్లో 91,340 క్యూసెక్కులుగా నమోదైంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.991 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 అడుగులు కాగా, ప్రస్తుతం 317.680 అడుగుల నీటిమట్టం ఉన్నది. కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో 19,570 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 19,570 క్యూసెక్కులుగా నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. బుధవారం సాయంత్రం వరకు 1,89,651 క్యూసెక్కుల వరద రాగా ఏడు గేట్లు పది ఫీట్ల మేర ఎత్తి 1,89,133 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 215.8070 టీఎంసీలకు గాను 202 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో డ్యాం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి క్రస్ట్ గేట్లు, జలవిద్యుత్తు కేంద్రాలు, కాలువల ద్వారా 2,96,246 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది. సాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 590 (312.0450 టీఎంసీలు) అడుగులకు గాను 588.80 (308.4658 టీఎంసీలు) అడుగుల మేర నీరు నిల్వ ఉన్నది. ఎడమ, వరద కాలువకు నీటి విడుదలను నిలుపుదల చేయగా, కుడి కాలువకు నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు తగ్గించారు. మూసీ ప్రాజెక్టుకు వరద వస్తుండగా 5 గేట్ల ద్వారా 6,328.50 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నది. కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదలను నిలిపి వేశారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు బుధవారం 4,336 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు 11వ క్రస్ట్ గేటు 1.5 మీటర్ల మేర ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, 22.284 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బరాజ్‌కు 1,11,685 క్యూసెకుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**పెరిగిన వాహనాల లైఫ్‌ట్యాక్స్**

వాహనదారులపై రవాణా శాఖ భారీగా పన్నుల భారం మోపింది. ఇప్పటికే వాహనాలను కొనుగోలు చేయాలంటేనే బెంబేలెత్తుతున్న వాహనదారులకు లైఫ్‌ట్యాక్స్‌ను మరింత పెంచింది. కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై లైఫ్‌టాక్స్‌ను రెండు నుంచి ఐదు శాతం వర కు పెంచింది. పాత వాహనాలపై ఒకటిన్నర శాతం నుంచి రెండు శాతం వరకు పన్నులు పెంచింది. గతంలో రూ.20 లక్షలు దాటిన ఏ వాహనానికైనా 18 శాతం పన్ను విధించేవారు. తాజాగా తాజాగా 20 లక్షల నుంచి 50 లక్షల మధ్య ఉన్న వాహనంపై 22 శాతం వసూలు చేయనున్నారు. ఇక రూ.50 లక్షలు దాటిన వాహనం పై 25 శాతం విధించనున్నారు. ఈ మేరకు బుధవారం ఉత్వర్వులు జారీచేసింది.

**శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతున్న వరద.. డ్యామ్ ఏడు గేట్ల ఎత్తివేత..!**

ఎగువ నుంచి శ్రీశైలం డ్యామ్‌కు వరద పోటెత్తుతున్నది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల



నుంచి వరద కొనసాగుతున్నది. ఈ క్రమంలో అధికారులు ప్రాజెక్టు ఏడు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సుంకేశుల, జూరా ప్రాజెక్టుల నుంచి 1,37,399 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.70 అడుగుల మేర నీరుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 202.05 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతుంది. జల విద్యుత్ కేంద్రాల ద్వారా 65,651 క్యూసెక్కులు సాగర్‌కు వెళ్తున్నది. స్పిల్‌వే నుంచి 1.89లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది.

**వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు..!**

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో గురువారం పాఠశాలలు, కళాశాలలకు భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ ప్రావీణ్య సెలవులు ప్రకటించారు. అలాగే, వికారాబాద్ జిల్లాలోని పాఠశాలకు గురు, శుక్రవారాల్లో సెలవులను ప్రకటిస్తూ ప్రతీక్ జైన్ ఆదేశాలు జారీ చేశారు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముద్గురుచింతంపల్లి సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా నస్కల్ వాగు, బూరుగుపల్లి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పరిగి, వికారాబాద్, నస్కల్ మీదుగా రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ఆటోలు, బస్సులు, బైక్‌లు అటువైపుగా వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే, నల్గొండ జిల్లా త్రిపురారంలో ఐదుగంటల నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నది. సూర్యాపేట జిల్లా కోదాడలో నాలుగు గంటల నుంచి ఏకధాటిగా వర్షం పడుతుంది. వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. అంతరగంగా వాగు ప్రవహిస్తున్నది. కోదాడ మండలం తొగర్రాయి, కూచిపుడి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

## ఆరు గ్యారంటీలపై ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పండి

కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభు త్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఇప్పటి వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హిమాయత్ సాగర్ పక్కన 85 ఎకరాల్లో ఈ పార్క్ ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ పార్క్ లో పక్షిశాలను ఏర్పాటు చేసి దాదాపు 1,500 రకాల పక్షులను సేకరించి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఒక రోజంతా అక్కడే గడిపేలా పలు అడ్వెంచరస్ గేమ్స్ ను కూడా రూపొందిస్తున్నారు. క్లైంబింగ్ వాల్, రోలర్ కోస్టర్, స్కై బ్రిడ్జ్, జాయింట్ స్వింగ్, హ్యూమన్ స్లింగ్ షాట్, జిప్ బైక్, 360 డిగ్రీల ఫ్లయింగ్ సైకిల్, రోప్ కోర్స్, బంగా ట్రంప్ లైన్ వంటివి ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాలయాలు ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. సమీక్షలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కేఎస్ శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాశయాలు నింపండి

### వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి

### మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

సిద్దిపేట,ఆగస్ట్13 :నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

### మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు

### అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు .. సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్13 : రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.


## ఇకపై ఒక్కరోజులోనే వీసా జారీ

### నిబంధనలను సరళతరం చేసిన కేంద్రం

### విదేశీ విభాగ ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి బండి సంజయ్ సమావేశం


సాక్షి, న్యూఢిల్లీ: వీసా జారీ చేయడానికి ప్రస్తుతం కొన్ని వారాల సమయం పడుతోంది. ఇకపై అన్ని పత్రాలు సమర్పిస్తే ఒక్క రోజులోనే వీసాను పొందేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులుబాటు తీసుకొచ్చింది. అక్రమ వలసదారులు, గడువుతీరినా దేశంలోనే ఉండే విదేశీయులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్ (డీపీఎం), ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ (ఎఫ్ఐపీ) అనే రెండు కొత్త పోర్టల్స్‌ను ప్రారంభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ బుధవారం ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో విదేశీ విభాగ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో వీసా విధానాల సరళతరం, ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టుల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ-వీసాల వాటా 65.15 శాతం. వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుంచి ఒక రోజులోపు తగ్గినట్టు కేంద్రమంత్రికి అ్యధికారులు తెలిపారు. అధికారుల పనితీరును అభినందించిన బండి సంజయ్.. వీసా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టు (ఐసీపీ)ల ఆధునీకరణలో భాగంగా ఆటోమేటెడ్ ట్రావెల్ డాక్యుమెంట్ స్కానింగ్, బయోమెట్రిక్ నమోదు సదుపాయాలను కల్పించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్‌లలో ఫాస్ట్-ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం (ఎఫ్‌టీఐ-టీటీపీ) అమలు చేస్తున్నట్టు అధికారులు చెప్పారు.

# భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!



విధించిన సంగతి తెలిసిందే. మేం చెప్పినట్లు వినకపోతే.. ముందు ముందు ఇంకా పెంచుతామని ట్రంప్ హెచ్చరించాడు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వచ్చే నెల సెప్టెంబర్ లో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి జనరల్ డిబేట్ సెప్టెంబర్ 23-29 వరకు కొనసాగుతుంది. ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, ట్రంప్ తోపాటు పలువురు ప్రపంచ నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యలపై పరిష్కారం కోసం ట్రంప్ తో మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే, పలు దేశాల అధిపతులతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

# రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం



బుధవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. 'ప్రపంచస్థాయి అధునాతన సిస్టం అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం. అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం. రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తుది ఆమోదం లభిస్తే పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు' అని విమర్శించారు.

**ఏపీకి ఎలా కేటాయిస్తారు?**

అన్ని రకాలుగా అర్హతలున్న తెలంగాణను విస్మరించి కనీస సంసిద్ధత లేని ఏపీకి ప్రాజెక్టును ఎలా కేటాయిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. 'తర్కానికి అందని, న్యాయ విరుద్ధమైన ఈ నిర్ణయం పెట్టుబడిదారులకు తప్పుడు సంకేతాలు పంపే ప్రమాదముంది. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామికాభివృద్ధికి మంచిది కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది. వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని తెలంగాణకు మేలు చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

# వారి సభ్యత్వాలు రద్దు!

బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు.

# దేశ భద్రతకు 2.2 లక్షలకు చేరిన సిఐఎస్ఎఫ్ సైన్యం

### బలపడుతున్న భారతదేశ భద్రత

ఐదు సంవత్సరాల పాటు 14 వేల నియామకాలు కా్రపా,వార్త మిర్రర్, ఆగస్టు 13: పారిశ్రామిక భద్రతను మరింత బలోపేతం చేయడం మరియు దేశ ఆర్థిక అభివృద్ధికి సురక్షితమైన పునాదిని అందించడంలో ఒక ముఖ్యమైన అడుగు పడింది.కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం అధికార బలాన్ని ప్రస్తుత రూపాయల 1,62,000 నుండి 2,20,000 కు పెంచడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వైపు చేరుకుంటున్నందున ఈ పెరుగుదల వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగం,ఓడరేవు రంగం,థర్మల్ విద్యుత్ ప్లాంట్లు,అణు సంస్థాపనలు,జలవిద్యుత్ ప్లాంట్లు,జమ్మూ కాశ్మీర్‌లోని జైళ్ల వంటి కీలకమైన సంస్థాపనలు వంటి అనేక రంగాలలో సిఐఎస్ఎఫ్ విస్తరణను బలోపేతం చేస్తుంది.ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో వామపక్ష తీవ్రవాదం తగ్గడంతో,కొత్త పారిశ్రామిక కేంద్రాలు ఉద్భవిస్తాయని భావిస్తున్నారు.ఈ యూనిట్లకు సమగ్రమైన, ప్రభావవంతమైన భద్రతను అందించడానికి బలమైన సిఐఎస్ఎఫ్ ఉనికి తప్పనిసరి.ఈ దళం సంఖ్య పెరుగుదల కొత్త ఉపాధి అవకాశాలను కూడా తెస్తోంది.2024 సంవత్సరంలో 13,230 మంది కొత్త సిబ్బందిని నియమించారు.2025 లో 24,098 పోస్టులకు నియామక ప్రక్రియ కొనసాగుతోంది.రాబోయే ఐదు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం సుమారు 14,000 మంది కొత్త సైనికులను సిఐఎస్ఎఫ్ లో చేర్చుకుంటారని






అంచనా.సవాలుతో కూడిన పరిస్థితులకు మరింత సన్నద్ధమవుతుంది.ఈ నియామకాలలో మహిళల భాగస్వామ్యం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు.ప్రతి స్థాయిలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా పనిచేస్తున్న సిఐఎస్ఎఫ్ విధానాల ద్వారా మద్దతు లభించనుంది.

# భూధాన్ పోచంపల్లి వద్ద ఉన్న జూలూరు లెవెల్ బ్రిడ్జి, సంగం బ్రిడ్జిలను పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్





పోచంపల్లి వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్‌లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మూసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ భూధాన్ పోచంపల్లి వద్ద ఉన్న జూలూరు మూసి లో లెవెల్ బ్రిడ్జి, సంగం బ్రిడ్జులను పరిశీలించారు. వరదనీరు ఎక్కువగా వచ్చే పరిస్థితుల్లో రహదారులను తాత్కాలికంగా మూసివేయాలని అధికారులను సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని తెలిపారు.

# ఐక్యతతో మహాబలం: దరిపల్లి ప్రవీణ్ కుమార్, కన్వీనర్

### వలిగొండ కుమ్మరి సంఘం కమిటీ ఎన్నిక

ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 13( వార్త మిర్రర్ ) : వలిగొండ మండలంలోని మార్కెట్ యార్డ్ నందు మండల కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ పాల్గొన్నారు. వలిగొండ మండల కమిటీని ఏకగ్రీవంగా 24 గ్రామాల కుమ్మరుల సమక్షంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా వలిగొండ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులను ఐక్యంగా ఉంచడమే నా లక్ష్యమని, ఇప్పటివరకు మన యాదాద్రి భువనగిరి జిల్లా లోని 17 మండలాలకు ఈ రోజు జరిగిన వలిగొండ మండల కమిటీ తోటి మొత్తం 16 మండలాలు విజయవంతంగా పూర్తయ్యాయని ఇంకా ఒక బొమ్మలరామారం మండలం మాత్రమే మిగిలి ఉందని అన్నారు. కుమ్మరులంతా ఐక్యంగా ఉండాలని కుమ్మరులు రాజకీయాల్లో ఎదగాలని గ్రామ దేవతల దగ్గర పూజారిగా మన కుమ్మరులు ఉన్నందుకు మనం ఎంతో గర్వించాలని,బీసీ బీ లో ఉన్న కుమ్మరులను బిసి ఏ లోకి మార్చే వరకు పోరాడాలని, మన హక్కులు సాధించేవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. తదనంతరం వలిగొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు వలిగొండ మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వలిగొండ మండలంలోని ప్రతి గ్రామం తిరిగి మన కుమ్మరి సంఘం అభివృద్ధికి కచ్చితంగా నా యొక్క సేవలు అందిస్తానని అన్నారు. ఎన్నుకోబడిన మండల కమిటీ కార్యవర్గం వలిగొండ మండల



అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు ఆరూరి వెంకటేశం, పాలేర్ల మహేష్ ఉపాధ్యక్షులుగా బేతాళ మల్లేష్ ఓరుగంటి సాయికిరణ్, గంగదారి నరసింహ మీడియా అభ్యర్థి, మండల సహ కార్యదర్శి పరశురాములు, దానయ్య , గంగదారి విక్రమ్ కోశాధికారి నానచర్ల ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, సభ్యులు తాడూరి రాజ్ కుమార్ తోపాటు గంగదారి జంగయ్య, నాన చెర్ల రమేష్, గంగాధారి దయాకర్, గంగాధర వెంకటేశం, పల్లెర్ల నరేష్, నానాచర్ల గణేష్, ఆరూరు వెంకటేష్, రామలింగస్వామి మల్లేష్ అంజయ్య నరసింహ మల్లేశం శేఖర్ పరశురాములు గంగాధర దేవేందర్ బేతాళ సోమయ్య, గంగ దారి యాదగిరి నరసింహ,విక్రం, మాడుగుల దానయ్య, మహేష్ సురేష్ ,నరసింహ, మల్లయ్య , అబ్బయ్య మరియు వలిగొండ మండలలోని 24 గ్రామాల నుండి కుమ్మరులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జోరుగా కురుస్తున్న వర్షాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### బడంగ్పేట్, మీర్పేట్, తుక్కుగూడ కమిషనర్లు కూడా అప్రమత్తంగా ఉండాలి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 13 ... మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వర్షాల ప్రభావం, సమస్యల పరిష్కారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సభలో ఆమె మాట్లాడుతూ, అధికారులు వార్డు వారీగా వర్షం ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారని తెలిపారు. ముఖ్యంగా ఉస్మాన్ నగర్, నబీల్ కాలనీ, శ్రీరామ్ కాలనీ వంటి చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, విపత్కర పరిస్థితుల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని ఆమె ఆదేశించారు. సానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను




ఆదేశించారు.ఈ సమావేశంలో కమిషనర్ బి. వెంకట్రావు, డీఈ, మాజీ చైర్మన్ అహ్మద్ సాది, మాజీ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, అలాగే ఎంఐఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి ఆగస్టు 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట, బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్లవారి పల్లి వంశీ ,అల్లుడు కృష్ణ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 13 ... 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించినటువంటి హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాలతో భారత్ మాతాకీ జై నినాదాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈఓ మల్కా యశస్వి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.



## గోపాలమిత్ర పశు వైద్య శిబిరం ప్రారంభించిన అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్రావు

మిర్యాలగూడ ఆగస్టు 13:- (వార్త మిర్రర్) పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు బుధవారం ప్రారంభించారు. వైద్య శిబిరంలో 53 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. 26 దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. కార్యక్రమంలో డిఎల్డిఎ ఈఓ డాక్టర్ రాజశేఖర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, జానీ పాషా, ఎల్ఎస్ ఎ.రమ్య, నాగరాజు, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు ప్రభాకర్, సందీప్, నాగరాజు, హరికృష్ణ, శ్రీను, వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ , ఆగస్టు 13:- (వార్త మిర్రర్) దేశంలో నాటినుండి విద్యార్థుల పక్షాన పోరాడిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే కేవలం అది ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని మాజీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రూపవతి విష్ణు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల ఆవరణలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రూపవతు విష్ణు శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమన్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలన్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఎఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ధనము, సన్నీ, దర్శనం వినయ్, రాంబాబు, అమృత, ప్రణయ్, శోభన్, వినోద్, కుమార్, శేఖర్ బాబు, సుందర్, జగపతి, సన్నీ, శృతి, మమత, హరిణి పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో వధూవరులను ఆశీర్వదించిన. సీనియర్ జర్నలిస్టు.ఆర్. బి రాములు

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 13( వార్త మిర్రర్) మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వివాహ వేడుకలలో డాక్టర్ ఆర్ బి రాములు మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుర్రి గాలమ్మ. సుక్కయ్య కుమారుడు ఉపేందర్ జనగాం గ్రామానికి చెందిన కుర్మతి సాలమ్మ వెంకటయ్య కుమార్తె వసంత వివాహ వేడుకలు పాల్గొన్న సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి.జీవితంలో ఉన్నత స్థాయి ఎదిగి పేరు ప్రఖ్యాతి తెచ్చుకొని నిండు నూరేళ్ల జీవితాన్ని సుఖ సంతోషాలతో సాగి పోవాలి.ఈ కార్యక్రమంలో రేవనపల్లి గణేష్.బొమ్మ లింగస్వామి గోసుకొండ చంద్రయ్య ఊదరి నరేష్.జనగాం ముత్యాలు.గడ్డం లక్ష్మయ్య యాదగిరి. బొమ్మ లక్ష్మయ్య .ఖమ్మం రాములు తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభం

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 13( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుమతితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు.తదనంతరం మునుగోడు శాసనసభ్యులు గౌరవనీయులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వివిధ గ్రామాల బాధితులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 31 గ్రామపంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## మాధగోని గిరి - కవిత నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన మాధగోని బాలరాజు– కీర్తిశేషులు అండాలుదంపతుల కుమారుడు మాధగోని గిరి– కవిత నూతన దంపతుల వివాహం కొయ్యలగూడెంలో లో రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ & ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రముఖ రియాల్టర్ మాధగోని చంద్ర మోహన్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, తండా నరసింహ గౌడ్, ఢిల్లీ వెంకట్ గౌడ్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పట్నం వెంకటేష్ గౌడ్, దూడల అశోక్ గౌడ్, తండ ధనుంజయ గౌడ్, పల్లె సీతారాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు,రాసాల వెంకటేష్ సాగర్, వీరమల్ల శీను గౌడ్, వీరమల్ల వెంకటేష్ గౌడ్,బొమ్మగాని రమేష్ గౌడ్, కంఠ మహేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్,రాపర్తి ప్రదీప్ గౌడ్,మాదగోని సుభాష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## స్కూల్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 13 ..మహేశ్వరం మండలం పరిధిలోని నాగారం గ్రామంలో ప్రైమరీ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాసేపు విద్యార్థులతో ముచ్చటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకునారు బుధవారం నాగారం ప్రైమరీ స్కూల్లో ఫర్నిచర్ ఉండగా వాటిని ఉపయోగించకుండా పక్కనపెట్టి విద్యార్థులను నేల పై కూర్చోబెట్టడాన్ని గమనించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి స్కూల్ ప్రిన్సిపల్ పై మండిపడ్డారు స్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు.లింగం ను ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామన్నారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నవీన్, జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, డైరెక్టర్ ప్రభాకర్, ఎక్స ఎంపీటీసీ రవీందర్, ఎక్స ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, రాజు, రాఘవేందర్ రెడ్డి, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు

## మహమ్మదాబాద్ గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం

## అధికార పార్టీ నాయకుడి ఇంటి ముందు ట్యాంక్ కి నీటి సరఫరా

### నీటి కోసం గ్రామ ప్రజల ఇబ్బందులు-కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి



వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడ్తునట్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామం లో ఆరు వాటర్ ట్యాంక్ లు నిర్మించారు. కార్యదర్శి నిర్లక్ష్యం వలన గత ఎనిమిది నెలల నుండివాటర్ ట్యాంక్ లలో నీరు లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఆరు వాటర్ ట్యాంకులు ఉన్న ఎనిమిది నెలల నుండి ఏ ట్యాంకులో వాటర్ పెట్టకుండా అధికార పార్టీ నాయకుడి ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంక్ కి ప్రతిరోజు నీటి సరఫరా చేస్తున్నాడని ట్యాంక్ నిండి గంటల కొద్దిగా నీరు రోడ్డు పై వృధా గా పోతున్న పట్టించు కోవడం లేదన్నారు.ఈ విషయంపై గ్రామస్తులు చాలాసార్లు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన అయన తిరిగి అదే వాటర్ ట్యాంక్ లో నీటిని నింపడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిస్కరించి,గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కొందరు నకిలీ గాంధీలు వేషం వేసుకొని దేశాన్ని అస్తీర్ణపరచాలని చాలామంది చూస్తున్నారన్నారు. వారందరికీ బుద్ధివచ్చే విధంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్క యువకులు, విద్యార్థులు తమ ఇండ్లపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్,మునుగోడు అసెంబ్లీకన్వీనర్ దూడల బిక్షం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్,మున్సిపల్ అధ్యకురాలు కడారి కల్పన,మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య,చినుకాని మల్లేశం,ఉప్పు బుచ్చయ్య, రెక్కల సుధాకర్ సుధా రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,పూలే శ్రీధర్ బాబు,ఆలే చిరంజీవి,యువ మోర్చా నాయకులు వినయ్ రెడ్డి,అంతటి నరేష్, పందుల శరత్, సంతోష్,పవన్,శివ,కార్తీక్, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు..

# చేయూత పెన్షన్ దారుల ఆలేరు నియోజకవర్గ సన్నాహక సభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ



ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 13( వార్త మిర్రర్)వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరిమహిళలతో పాటు మొత్తంచేయూతపెన్షన్లన్నీనాలుగువేలకు పెంచాలనిడిమాండ్ చేస్తూ ఆలేరు పట్టణంలోని వై యన్ ఎస్ ఫంక్షన్ హాల్లో చేయూత పెన్షన్ దార్ల నియోజకవర్గ సన్నాహకసభనునిర్వహించడం జరిగింది.ఈ సభకు వి హెచ్ పి ఎస్ నేత జాలపు సిద్దా రెడ్డిఅధ్యక్షతవహించారు.సభకు హెచ్పిఎస్ నేత లోడి ధనుంజయ్య గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతిమంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూతపెన్షన్లుపెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందనిఅన్నారు.ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్కరూపాయి పెన్షన్ కూడా పెన్షన్ లేదని అన్నారు.ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండాపెన్షన్దారులను మోసం చేస్తున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు , ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు , అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు.తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు.పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 3 న హైదరాబాద్ లో జరిగేచేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామంనుండి పెద్ద ఎత్తున తరలిరావాలనిపిలుపునిచ్చారు.ఈ సభకు ఆలేరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి పెన్సన్ దారుల పెద్ద ఎత్తున కదలి వచ్చారు.కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ నాయకులు గుజ్జ అశోక్, బండజహంగీర్,ఎం డి ఉస్మాన్,మల్గా సత్తయ్య,ఒంటరి మహిళ, వృద్ధుల వితంతువుల, బీడీ కార్మిక సంఘం నాయకులు దాస్యపు కవిత, లక్ష్మీ,అనిత, ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి విహెచ్పి ఎస్ అనుబంధ సంఘాల నాయకులుఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,మందుల లింగ స్వామిమాదిగ,ఆకారపు లక్ష్మీ నారాయణ,మైలారం జంగయ్య,ఆడెపు శ్రీనివాస్, బూడిద జానీ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సిరిపురం శ్రీనివాస్, జామ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, కందుల నర్సింగ్ రావ్,మైలారం రామకృష్ణ మాదిగ, బొర్రా నర్సింహ్మా, యాట చందు,బాషాబోయిన ఐలయ్య, హరి నాయక్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి దొర డీజే సాంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన రగుడంపల్లి

### నాయిదొరో డీజే ఫుల్ సాంగ్ యూట్యూబ్ లో రిలీజ్



దేవరకొండ ఆగస్టు 13 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ప్రొడ్యూసర్ మునిని యశ్వంత్ లక్ష్మణ ఆధ్వర్యంలో నాయి దొర డీజే రీమిక్స్ సాంగ్ పోస్టర్ ను రైటర్ సింగర్ యూట్యూబర్ వెంకటయ్య రగుడంపల్లి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో ఫోక్ యాక్టర్ మునిని అంజిబాబు నటించిన పాటలు ప్రేక్షకులందరిని, వీక్షకులందరిని బాగా అలరిస్తున్నాయని , అలాగే మునిని అంజిబాబు నాకు మంచి మిత్రుడు అని ఆయన ఎంతో శ్రమించి పాటల కోసం కష్టపడుతూ పాటలను దేవరకొండ ప్రాంతం కోసం దేవరకొండ పరిసర ప్రాంతాలలో ఉన్న లొకేషన్ లను చూపించడానికి ప్రయత్నిస్తున్న మునిని అంజి బాబుకు అభినందనందనలు.. అలాగే ఈ నాయి దొర డీజే పాట అందరినీ అలరించి విజయవంతం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటూ. మునిని అంజిబాబు ముందు ముందు ఇంకా ఎన్నో పాటలను, సమాజానికి ఉపయోగపడే షార్ట్ ఫిలిమ్స్ లాంటివి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత మునిని యశ్వంత్ లక్ష్మణ, గద్దల పౌల్ రాజ్ , మునిని అంజన్ కుమార్ నీలగిరి వార్త రిపోర్టర్, నేనావత్ స్వామి నాయక్ చందంపేట క్రైమ్ మిర్రర్ రిపోర్టర్, బూషరాజు రాములు, బురక ప్రభు, పొట్ట లవన్ తదితరులు పాల్గొన్నారు..

# పంబాల పర్వతాలు ను సత్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, ఆగస్టు 13 వార్త మిర్రర్ :హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో “పంబ ప్రదర్శన కళ %-% సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనం” అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తి చేసి, ఇటీవల తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన పంబాల పర్వతాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ పంబాల పర్వతాలకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ జానపద కళలపై, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడి, అనాదరణకు గురైన సమూహాలపై జరిగే ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తు తరాలకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చేరవేస్తాయని అన్నారు. పర్వతాలు కృషి మరింత విస్తరించి, ఇతర పీడిత వర్గాల సాహిత్య, కళా చరిత్రలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాక, త్వరలోనే పంబాల పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పర్వతాలు నుంచి పరిశోధనలు, పబ్లికేషన్లు, పుస్తకాల రూపంలో వెలువడి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధనలో మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

### భారత్ పై ట్రంప్ విధించిన సుంకాలు వెంటనే ఉపసంహరించుకోవాలి

### ట్రంప్,కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధంచేసిన రైతు సంఘం, ఏఐటీయూసీ




దేవరకొండ ఆగస్టు 13 వార్త మిర్రర్ అమెరికా సామ్రాజ్యవాద అడుగులకు మడుగులోత్తుతూ దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ కు తాకట్టు పెట్టే విధంగా ప్రధానీ విధానాలు ఉన్నాయని,కేంద్రం ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ,రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు ప్రజలకు ప్రజా పంపిణీ పథకాలను పాతరవేసే దిశలో అడుగులు వేస్తున్నందుకు నిరసనగా ఈనెల 13వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా దేవరకొండలో తెలంగాణ రైతు సంఘం, ఏఐటీయూసీ, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ట్రంప్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ దగ్గర 167 జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయటం సిగ్గుచేటని అన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు సమూలంగా మార్చివేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు అనుకూలంగా తీసుకొని రావడం విచారకరమని అన్నారు. దేశ సంపద సృష్టించే కార్మిక వర్గము నోట్లో మట్టి కొడుతూ ధనవంతుల కొమ్ముగాస్తున్న ప్రభుత్వం విధానాలు తిప్పి కొట్టాలని అన్నారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే నియంత్రించడం చేతగాని ప్రభుత్వం అమెరికా భారత వస్తువులపై సుంకాలు పెంచుతున్న నిమ్మకు నేరెత్తినట్లు వివరిస్తుందని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాద అడుగులకు మడుగులోత్తుతూ దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ కు తాకట్టు పెట్టే విధంగా ప్రధానీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పోరేటు నినాదంతో దేశవ్యాప్తంగా పోరాటాలను తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే వాటిని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకొచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు రైతు కార్మిక వ్యతిరేక విధానాలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,సిపిఐ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ఉజ్జిని అంజల్ రావు, నూనె వెంకటేశ్వర్లు,ఎండి మైనొద్దీన్,ఎలిమినేటి ఉస్సేన్, జక్క మాధవరెడ్డి,గంగలి పుల్లయ్య, కాటం గోవర్ధన్,గొడుగు శ్రీను, వంకేశ్వరం చక్రి, తోటపల్లి నాగేష్, ఎండి జామిల్,కుంభం రాములు,మావిళ్ల వెంకటయ్య,పాత్లావత్ గోపి,కందుకూరి శ్రీను, ఏషామోని మల్లేష్,సోమిడి శివ,పల్లె కృష్ణయ్య,జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా లేని సాగు చేస్తున్న రైతుల కల సాకారం చేసిన సబ్ కలెక్టర్ అమిత్ కు సన్మానం



మిర్యాలగూడ, ఆగస్టు 13:- ( వార్త మిర్రర్) పట్టా లేకుండా సాగు చేస్తూ పట్టా కోసం తిరిగి ఇరవైయ్యేళ్ళ కలను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ సాకారం చేయడంతో బుధవారం సంబరంగా ఆయనను సన్మానించిన కల్లేపల్లి గ్రామ రైతులు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.148 ప్రభుత్వ భూమిలో గత 20 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ పాసుబుక్ కలిగి ఉన్న కొన్ని సంవత్సరాల క్రితం ఎల్ఆర్ యుపి సమయంలో అట్టి సర్వే నెంబర్ లోని భూమి మొత్తం 900 ఎకరాలు ఫారెస్ట్ భూమి అని తప్పుగా నమోదు చేసి వారి పాసుబుక్లను పార్ట్ బిలో ఉంచారు. పట్టాదారులందరు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను కలిసి వారి సమస్యను తెలియజేయగా సబ్-కలెక్టర్ దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.148 నందు సర్వే చేయించి ఫారెస్ట్ భూమి హద్దులు గుర్తించి మిగిలిన ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి మిగతా భూమిలో ఖబ్జా, పట్టా హక్కు కలిగి ఉన్న వారందిరికి తిరిగి పాస్బుక్లను ఇప్పించారు. భూమి హక్కు పొందిన రైతులందరు బుధవారం సబ్-కలెక్టరేట్ లో వారు కలిసి సన్మానించి సబ్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా వారందరు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సమస్య వల్ల తిరగామని, సబ్-కలెక్టర్ చొరవ వల్లనే వారి సమస్య పరిష్కారం జరిగి, తిరిగి వారు భూమి హక్కు పొందారని తెలిపారు.

# ఒక్కరి కోసం అందరు... అందరి కోసం ఒక్కరు

## మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హాన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13 : మనమంతా ఐక్యంగా ఉండి సమస్యలు ఎదురైనప్పుడు ఒక్కరి కోసం అందరు .. అందరి కోసం ఒక్కరుగా కలిసికట్టుగా ముందుకు సాగాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హాన్మాండ్లు అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ హాజరై 2025 –27 సంవత్సర నూతన అధ్యక్షులుగా భోగ రాజేశం, ఉపాధ్యక్షుడిగా దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్, కోశాధికారిగా ఆడెపు నర్సయ్య లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సంఘ సభ్యులను సమన్వయం చేసుకునేందుకు సంఘంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సభ్యులకు సమాచారం అందిస్తూ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలపాలని సూచించారు. మనందరం ఐక్యంగా ఉంటే భవిష్యత్తులో సంఘ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు పొందేందుకు తోడ్పడుతుందన్నారు. సంఘం ఎన్నికలు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం మాత్రమేనని తదనంతరం అందరం కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు భోగ రాజేశం మాట్లాడుతూ సంఘ సభ్యులు సహకారంతో పద్మశాలి సేవా సంఘ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్రశేఖర్, మాజీ కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, సిరిపురం రఘు, మాజీ కోశాధికారి నర్సయ్య, ఫోపా అధ్యక్షులు ఎలిగేటి రాజ్ కిషోర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్, సంయుక్త కార్యదర్శి అనుమండ్ల తేజ, పోప సభ్యులు దాసరి రామస్వామి, గాజంగి రాజేశం, సింగని రాందాస్, సామల్ల గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ ఆగస్టు 13:- (వార్త మిర్రర్) రాష్ట్ర వ్యాప్తంగా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో మూడు రోజుల పాటు భారీ వర్ష సూచనలు వాతావరణ శాఖ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఛాంబర్ లో ఎంపిడిఓలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా నది, మూసి నది, తుంగపాడు బంధం, వాగుల వెంట ఉన్న గ్రామ ప్రజలు నదుల, వాగుల వద్దకు వెళ్ల వద్దన్నారు. భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు అనవసరంగా బయటకు వెళ్ళవద్దని ఆయన కోరారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయ వద్దని సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓలు ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నదులు, వాగులకు వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. డివిజన్ లోని ఏదైనా గ్రామంలో విపత్కర పరిస్థితులు ఏర్పడితే, ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రజలు డివిజన్ లోని కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 086892 95001కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ సురేష్ కుమార్, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఎం. రమేష్ లు పాల్గొన్నారు.



## అండర్ -19 క్రికెటర్ ను సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 13 వార్తా మిర్రర్ :

యువత క్రీడారంగంలో రాణించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు, దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నేపాల్ దేశంలో జరిగిన ఇండియా– నేపాల్ అండర్ –19 క్రికెట్ టోర్నమెంట్లో ఇండియా అండర్ –19 క్రికెట్ జట్టు విజయం అందుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా డిండి మండలం వావిల్ కోల్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న క్రికెటర్ వెంకటేష్ ను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, తెలంగాణ మాదిగ సైన్యం రాష్ట్ర అధ్యక్షులు కత్తుల రవన్న మాదిగ, నాయకులు జుట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ముందు గాంధీజీ, అంబేద్కర్,చిత్రపటాలు ఏర్పాటు చేయాలి..

### సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13

సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఆగస్టు 15 శుక్రవారం రోజున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసే అధికారులు రాజకీయ నాయకులు విద్యాసంస్థలు యూనియన్ అధ్యక్షులు జాతీయ జెండాకు ఉండవలసిన నియమాలు పాటించాలని అన్నారు. బొంగుకు కషాయం తెలుపు ఆకుపచ్చ రంగులు వేయాలని లేదా రంగుల పేపర్స్ అంటించాలని జాతీయ జెండా ముందు గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని సమయపాలన పాటించాలని ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని మన దేశభక్తిని చాటే విధంగా ఉండాలి.జాతీయ పతాకం ఎగరవేసే ప్రతి ఒక్కరికి పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను జాతీయ జెండా కు ఉండవలసిన నియమాలు పాటించకుండా చూసి చూడనట్టు వ్యవహరించిన వారి పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ స్పందించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తున్నాను.

## చౌటుప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో హెల్ప్ లైన్ :7893111556 నెంబర్ ను స్పందించగలరు..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13

చౌటుప్పల్ మండల కేంద్రం లోని ఎమ్మార్వో వీరాబాయి పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చౌటుప్పల్ రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం చౌటుప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో హెల్ప్ లైన్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వో వీరాబాయి తెలిపారు. వర్షాల వల్ల ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే, వెంటనే 7893111556 నంబర్కు సంప్రదించాలని ఆమె ప్రజలను కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు.



## పాత్రికేయులు చింతకింది సుధాకర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 13( వార్త మిర్రర్) నారాయణపురం మండలం విజయ క్రాంతి రిపోర్టర్ చింతకింది సుధాకర్ జన్మదిన వేడుకలను పత్రిక విలేకరులు,ఆయన మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ క్రమ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,క్రైమ్ మిర్రర్ విలేఖరి ఉప్పుల వెంకటేశం,విశ్వంభర విలేఖరి శికిలమెట్ల ప్రభాకర్,నిజం న్యూస్ విలేకరి సింగం కృష్ణ,మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్,శంకర్, అందె నరేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న ఓయూ స్నాతకోత్సవం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 13 .... భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ నెల 19న జరగనున్న ఓయూ 84వ స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందించనున్నట్లు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తెలిపారు. ఈ మేరకు ఓయూ గెస్ట్ హౌజ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలక మండలి నిర్ణయాలను ప్రొఫెసర్ కుమార్ వివరించారు. అంతరిక్ష పరిశోధనలో దేశానికి తిరుగులేని ఆధిపత్యాన్ని అందిస్తున్న భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం.. ఇస్రో ఛైర్మన్ కు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ 84వ ఓయూ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు.ప్రపంచానికి, దేశానికి ఆయా రంగాల్లో విశిష్ట సేవలందించిన అత్యంత ప్రతిష్టాత్మక వ్యక్తులకు ఓయూ గౌరవ డాక్టరేట్లు అందించి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, రవీంద్ర నాథ్ ఠాగూర్, పండిట్ జవహార్ లాల్ నెహ్రూ, సి.రాజగోపాలాచారి, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, యాసర్ ఆరాఫత్, డాక్టర్ వై. నాయుడమ్మ, డాక్టర్ మన్మోహన్ సింగ్, శంతను నారాయణ్, జస్టిస్ ఎన్.వి రమణ సహా 49 మంది ప్రముఖులను గౌరవ డాక్టరేట్లతో ఓయూ సత్కరించుకుందన్నారు. 50వ గౌరవ డాక్టరేట్ ను ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కు ఇవ్వాలని వర్శిటీ పాలకమండలి నిర్ణయం తీసుకుందన్నారు.ఈ స్నాతకోత్సవానికి అనేక ప్రత్యేకతలున్నాయని చెప్పారు.రికార్డు స్థాయిలో పరిశోధకులు తమ పీహెచ్డీ పట్టాలను అందుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. 2022%-%2023, 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బంగారు పతకాలు అందుకోనున్నారు. 2022%-%2023 విద్యాసంవత్సరానికి 58 బంగారు పతకాలు 2023%-%2024 విద్యా సంవత్సరానికి 63 బంగారు పతకాలు అందించనున్నాం. మొత్తం ఈ స్నాతకోత్సవంలో 121 బంగారు పతకాలు విద్యార్థులు అందుకుంటారు.రికార్డు స్థాయిలో పీహెచ్డీ పూర్తి చేసిన 1261 మంది విద్యార్థులు పట్టాలు అందుకుంటారు. నవంబర్ 1వ తేదీ 2023 నుంచి 12వ తేదీ ఆగస్టు 2025 వరకు పీహెచ్డీలు పూర్తి చేసిన వారిలో 1261 మంది దరఖాస్తు చేసుకున్నారు. 83వ కాన్వొకేషన్ లో పీహెచ్డీ పట్టాలు పొందిన వారి సంఖ్య 979.. తో పోలిస్తే... ప్రస్తుతం 84వ కాన్వొకేషన్ లో పీహెచ్డీలు తీసుకునే వారి సంఖ్య 282 పెరిగింది.ప్రస్తుతం మనకున్న సమాచారం ప్రకారం ఒకే స్నాతకోత్సవంలో 1261 పీహెచ్డీ డిగ్రీలు అందజేయటం ఓ రికార్డు. ఇంతకు ముందు ఉస్మానియా విశ్వవిద్యాలయమే అత్యధికంగా 1026 పీహెచ్డీ డిగ్రీలు అందజేసింది. 108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్ట మొదటి సారిగా గౌరవ కులపతి గవర్నర్ పేరుతో గిరిజన విద్యార్థులకు ఆంగ్లంలో అత్యుత్తమ పీహెచ్డీ డిగ్రీకి బంగారు పతకాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు.ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ గా తమ విశిష్ట సేవలందిస్తున్న దేవసేన తన తండ్రిగారి పేరుతో బంగారు పతకాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఎంబీఏ ఫైనాన్స్ లో ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకాన్ని ఈ ఏడాది నుంచి అందిస్తున్నామని చెప్పారు.కేవలం పీహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకి గ్రహీతలను మాత్రమే స్నాతకోత్సవం జరిగే ఠాగూర్ ఆడిటోరియంలోనికి అనుమతిస్తున్నాం.స్థలాభావం వల్ల వారి తల్లిదండ్రులు, జీవిత భాగస్వాములకు ఠాగూర్ ఆడిటోరియం పక్కనే మరో డిజిటల్ తెరపై చూసే వెసులుబాటు కల్పిస్తున్నాం. స్నాతకోత్సవం జరిగే ఠాగూర్ ఆడిటోరియంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించటం లేదు. మొబైల్ ఫోన్ల డిపాజిట్ల కోసం ఎలాంటి ఏర్పాట్లు వర్శిటీ చేపట్టడం లేదు. సొంతంగా ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి. ఫొటోలు, సెల్ఫీ పాయింట్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వర్శిటీ చేపడుతోంది. కార్యక్రమం ముగిసిన మరుసటి రోజే ఫొటోలు ఓయూ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశాం. చిన్న పిల్లలను వెంటతీసుకురావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో 84వ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు ఒక్కో మీడియా హౌజ్ నుంచి ఒక్కో ప్రతినిధికి అవకాశం కల్పిస్తాం. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నేరుగా పీఆర్ఓ కార్యాలయం ద్వారా ఆయా మీడియా సంస్థలకు అందజేస్తాం. మీడియా సమావేశంలో ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెంద్ర కుమార్ నాయక్, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య శశికాంత్ ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 17,18 న శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి స్వర్ణ రథం ప్రారంభం




దేవరకొండ ఆగస్టు 13 వార్త మిర్రర్ ::::::::

శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 17,18 తేదీలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి స్వర్ణ రథము ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్ర ప్రధమంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథాన్ని ఈనెల 17 18 తేదీలలో ప్రారంభించి అమ్మవారి దేవాలయ మాడవీధులలో ఊరేగించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాగణపతి పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం కంకణ దారుణం గోమాత పూజా ధ్వజారోహణం అఖండదీపారాధన హెూమాలు స్వర్ణ రథమునకు విశేష పూజలు రథోత్సవ దేవత అవగాహనాలు వివిధ రకాల కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.



## మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13 : నిషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో సిబ్బంది బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గంజాయి,మత్తు పదార్థాలు చాక్లెట్ రూపంలో వస్తున్నాయని, హై స్కూల్ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు వాటికి బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ తోటి వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఎవరికైనా డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది దేశాభివృద్ధికి పాటుపడాలని కోరినారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య ,ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, అకౌంటెంట్ వరలక్ష్మి,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,కార్యాలయ సిబ్బంది,వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## డైమండ్ బేకరీ ఆధ్వర్యంలో లో 500 మంది పేదలకు అల్పాహార వితరణ



మిర్యాలగూడ , ఆగస్టు 13:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మునిసిపల్ కాంప్లెక్స్ డైమండ్ బేకరీ స్వీట్స్ హౌస్ ముందు డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు, సీనియర్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ మా శెట్టి గీత ల తనయుడు ధర్మతేజ అఖిల లకు శ్రీరామ్ పుట్టిన రోజు పురస్కరించుకొని బుధవారం సుమారు 500 మంది నిరుపేదలకు వితరణ నిర్వహించారు. ప్రకాష్ క్యాటరింగ్ సహకారంతో ఇడ్లీ, వడ, ఉప్మా, స్వీట్లను 500 మంది అభాగ్యులకు, పేదలకు అందజేశారు. పేదలకు తమ వంతు చేయూత అందించేందుకు దాతలు ముందుకు రావాలని మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ కోరారు. శుభ కార్యక్రమాలు జరుపుకుంటున్న తరుణంలో దాతృత్వం వహించి అభాగ్యులను ఆదుకునేందుకు ఉచిత అల్పాహార వితరణ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రకాష్ క్యాటరింగ్ స్టాఫ్, రోజా, వంశీ పాల్గొన్నారు.




## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం కొరకు ఎదురుచూపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి శ్వేత తండ్రి లచ్చయ్య చిన్న తనం లోనే మరణించాగా అప్పటినుండి అద్దె గృహంలో కిరాయికి ఉంటూ డిగ్రీ పూర్తి చేసింది. ఈ నెల 14 వ తేది గురువారం రోజున శ్వేత వివాహము కుదరగా తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమకు సహాయం చేయాలని శ్వేత తల్లి గంగు ప్రార్థించగా విషయం తెలుసుకున్న రామజీపేట వాస్తవ్యులైన నేతుల మహేష్ వనిత 5016 రూపాయలను కాకుస్తం వెంకటకృష్ణ, నూకల గంగాధర్ చేతుల మీదుగా అందజేశారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకొనే వారు ఉంటే 9346668554 నెంబర్ కి ఫోన్ పే ద్వార పంపించగలరని ప్రార్థిస్తున్నారు.